## దటీజ్ తెలంగాణ

మధ్యప్రదేశ్‌లో శిశుమరణాలు 43 (వెయ్యిమందికి), బాల్య వివాహాల శాతం 32.4, పారిశుద్ధ్యంలో 26వ ర్యాంకు, తలసరి ఆదాయంలో 21 ర్యాంకు.

తెలంగాణలో శిశుమరణాలు 21 (వెయ్యిమందికి), బాల్యవివాహాల శాతం 22.6, స్వచ్ఛభారత్, తలసరి ఆదాయంలో మొదటి స్థానం.

సంక్షేమం



ముస్లిం మైనారిటీ పేద కుటుంబంలో జన్మించిన అమ్మాయిల వివాహం కోసం తెలంగాణ ప్రభుత్వం 'షాదీ ముబారక్' పేరిట ఈ పథకాన్ని తీసుకొచ్చింది. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో 2,68,535 మంది లబ్ధిదారుల కోసం రూ.2,688 కోట్లకు పైగా ఖర్చు చేసింది.

షాదీముబారక్..

పథకం ప్రారంభం **2014**

లబ్ధిదారులు **2,68,535** మంది



## రేటెంత.. సపోర్టెంత..

పూర్వాశ్రమంలో అతని వృత్తి ఏంటన్నది మనకు అనవసరం. సున్నాలేశాడో, వేయించాడో, రియల్ ఎస్టేటో, కబ్జాలో, సెటిల్‌మెంట్లో... ఏదైనా కావచ్చు. ఇప్పుడది అప్రస్తుతం. రేవంత్ రెడ్డి బాగా చదువుకోలేదు. అర్థవంతమైన ఒక పూర్తి వాక్యం మాట్లాడలేడు. నోరు తెరిస్తే అసభ్య పదజాలం. సీఎం స్థానానికి అయినా గౌరవం ఇవ్వలేని అజ్ఞాని.

**కట్ చేస్తే....**

- తెలంగాణలో అప్పటి టీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రలో నోట్ల కట్టలతో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయి జైలుకెళ్లాడు రేవంత్ రెడ్డి. ఆ డబ్బు ఎలా వచ్చింది? ఎవరిది?

ఒకప్పుడు సోనియా గాంధీని 'బలి దేవత', రాహుల్ గాంధీని 'పప్పు' అని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడు. ఇప్పుడు సొంత పార్టీ వాళ్లే బాహాటంగా చెబుతున్న మాటల ప్రకారం, రూ. 50 కోట్లు ఢిల్లీలో చెల్లించి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా పీఠం ఎక్కాడు. అంత డబ్బు అతనికెక్కడిది?

- అంతకు ముందున్న టీడీపీలో వలస పాలకుల అడుగులకు మడుగులొత్తడం తప్ప.. రేవంత్ రెడ్డి కనీసం ఒక్కసారైనా మంత్రిగా చెయ్యలేదు. అంత పరపతీ లేదు. అంబానీ, అదానీ లెవెల్లో వ్యాపారవేత్త కూడా కాదు. ఎలక్షన్స్ కోసం ఇన్ని భారీ సభలను పెట్టేంత డబ్బు అతనికి ఎవరిస్తున్నారు?

**సింపుల్ ఆన్సర్...**

తెలంగాణలో మేం పోటీ చెయ్యం అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సపోర్ట్ చేయాలని బాబు అన్నారు. రేవంత్‌కు ఇంత డబ్బు ఎక్కడిదో ఇప్పుడు ఆలోచించండి. సో... రేవంత్ రెడ్డి అంటే బయటికి పీసీసీ ప్రెసిడెంట్ కావచ్చు. లోపల మాత్రం చంద్రబాబు పెంపుడు కొడుకే. మీరు బై మిస్టేక్ కాంగ్రెస్‌కో, రేవంత్ రెడ్డికో ఓటేస్తున్నారంటే అది వారికి వేస్తున్న ఓటు కాదు..డైరెక్ట్‌గా చంద్రబాబుకు వేస్తున్న ఓటు!

కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ తెలంగాణలోకి వలస పాలకులను తెచ్చుకుందామా? బీఆర్‌ఎస్‌కు ఓటేసి, దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న మన కేసీఆర్‌ను కాపాడుకుందామా?

**నిర్ణయం మీదే...**

... మనోహర్ చిమ్మని

### అటు భయం..

వసతుల లేమి.. ఔషధాల కరువు.. వైద్య సిబ్బంది కొరత.. కరెంటు కోతలు.. వెరసీ 24 గంటల్లో 24 మంది.. 48 గంటల్లో 31 మంది.. 8 రోజుల్లో ఏకంగా 108 మంది మృతి. డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో ఉన్న మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ దవాఖానలో దుస్థితి ఇదీ. అక్కడ పరిస్థితి ఎంతగా దిగజారిందంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనేంతగా...





### ఇటు అభయం..

అత్యాధునిక మౌలిక వసతులు.. జిల్లాకో వైద్య కళాశాల.. సూపర్ స్పెషాలిటీ దవాఖానలు.. కార్పొరేట్‌ను తలదన్నే సౌలత్‌లు. కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ వైద్యం రంగంలో జరిగిన సమూల మార్పులు ఇవీ. ఎంతగా అంటే పక్క రాష్ట్రం మహారాష్ట్ర వాసులు సైతం మన వైద్యాన్ని నమ్మేంతగా.. సరిహద్దులు దాటి తెలంగాణకు వచ్చి వైద్యం చేయించుకునేంతగా...

# సరిహద్దు సంజీవని రిమ్స్



## తెలంగాణ దవాఖానల్లో మహారాష్ట్ర గ్రామాల ప్రజలకు వైద్యం

తెలంగాణలో బీఆర్‌ఎస్ సర్కారు అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలకు మహారాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ రాష్ట్రానికి చెందిన అనేకమంది ముఖ్యంగా సరిహద్దులోని నాందేడ్, యావత్మాల్, చంద్రాపూర్, వార్ధా జిల్లాల ప్రజలు వైద్యం కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వస్తున్నారు. మహారాష్ట్రలోని సర్కారు దవాఖానల్లో పరిస్థితులు దారుణంగా ఉండటంతో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌తో పాటు సరిహద్దుల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చి ఉచితంగా చికిత్స పొందుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ వైద్యశాలను కేసీఆర్ ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ దవాఖానగా మార్చింది. ఇక్కడ రోజూ 1,200 మంది వరకు ఓపీ సేవలు పొందుతుండగా, 450 మంది ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. న్యూరో, గుండె సంబంధిత, పీడియాట్రిక్, యూరాలజీ తదితర సేవలతో పాటు అనేక రకాల సౌలత్‌లు అందుబాటులోకి వచ్చాయి.

**ఎక్కువగా కాన్పుల కోసమే..**

మహారాష్ట్ర నుంచి ఎక్కువ మంది అత్యవసర సేవలతో పాటు కాన్పుల కోసం ఆదిలాబాద్‌కు వస్తున్నారు. మాండ్వి, కొటారి, కనిగి, చిట్యాల నాగాపూర్, సిరిపురం, లింగి, గౌరి, హింగన్‌ఘాట్, ఉనికేశ్వర్, పిప్పర్‌శాండే, రాజంపేట, నారాయణపేట్, కుర్లి, ఉపాసనాల, కానర్‌గాం, దిగ్రస్, పిప్పల్‌కోటి, పాండ్రకవడ, బోరి, చెనాక, గుబిడి, కారేగాం, జునోని తదితర గ్రామాల మహిళలు మన సర్కారు వైద్యం కోసం వస్తుంటారు. వీరికి రిమ్స్ గైనకాలజీ విభాగంతో పాటు పీహెచ్‌సీల్లో కార్పొరేట్ తరహా వైద్యాన్ని అందిస్తున్నారు. దీంతో, ప్రతి నెలా 25 నుంచి 30 మంది గర్భిణులు వస్తున్నారు.

... భాకే రఘునాథ్‌రావు



**● మహారాష్ట్రలో రూ.35 వేలు అయినయి**

మహారాష్ట్రలో వైద్యసేవలు సరిగా ఉండవు. మా గ్రామంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానకు వస్తుంటారు. ఇక్కడి డాక్టర్లు మంచిగా చూస్తారు. నా మొదటి కాన్పునకు మహారాష్ట్రలో రూ. 35 వేల వరకు ఖర్చు అయ్యింది. తెలంగాణలో వైద్యం బాగుండటంతో రెండో కాన్పునకు ఆదిలాబాద్ సర్కారు దవాఖానకు వచ్చాను. ఆపరేషన్ చేశారు. కూతురు పుట్టింది. నన్ను, నా బిడ్డను డాక్టర్లు రోజూ వచ్చి చూస్తున్నారు. నయాపైసా ఖర్చు లేకుండా అన్ని ఉచితంగానే అందిస్తున్నారు.

- ఛాయ వివేక్ గౌరి, నాందేడ్ జిల్లా, మహారాష్ట్ర

## కంటివెలుగు.. చీకటి జీవితాల్లో వెలుగు



| మొదటి దశ.. | రెండో దశ.. |
|---|---|
| ప్రారంభం : 2018 ఆగస్టు 15 | ప్రారంభం : 2023 జనవరి 18 |
| కంటి పరీక్షలు : 1,54,72,849 మందికి | కంటి పరీక్షలు : 1,62,84,619 మందికి |
| రీడింగ్ గ్లాసెస్ : 22,94,217 (14.54 శాతం) | రీడింగ్ గ్లాసెస్ : 22,58,229 (13.86 శాతం) |
| ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ : 21,14,266 (13.66 శాతం) | ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ : 18,12,310 (11.12 శాతం) |
| అద్దాలు పంపిణీ : 44,08,483 | అద్దాలు పంపిణీ : 40,70,539 |
| కంటి సమస్యలు లేనివారు : 1,04,33,530 (71.8 శాతం) | కంటి సమస్యలు లేనివారు : 1,22,13,158 (75.02 శాతం) |

బృందాలు 1500 | క్యాంపులు 16,551 (రూరల్ – 12,763, అర్బన్ – 3,788)

☆ 2014కు ముందు.. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదు.

నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ ఇంపెయిర్‌మెంట్ కార్యక్రమం కింద కేంద్రం ఇప్పటివరకు 1,46,67,504 మందికి కేటరాక్ట్ సర్జరీలు చేయించింది.

### ■ ప్రయాణికులు, పాదచారులకు భద్రత



హైదరాబాద్‌లో ప్రయాణికులు, పాదచారుల భద్రత ఎంతో మెరుగుపడింది. ఉరుకుల పరుగుల జీవన విధానం వల్ల రోడ్లపై నిత్యం ఎక్కడో చోట ప్రమాదాలు జరిగేవి. ఎంతోమంది గాయాలపాలవ్వడంతో పాటు మృత్యువాత పడ్డారు. సమస్యను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు కాలుష్య నివారణకు చర్యలు తీసుకున్నారు. నగరంలోని సమస్యలను ఒక్కొక్కటిగా ఛేదించుకుంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లలో అన్ని మౌలిక వసతులు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదగాలంటే.. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలి. ముచ్చటగా మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి కావాలి.

- ఇ. తేజ్‌పాల్, కంటోన్మెంట్ వార్డు-7

**షహర్ కీ బాత్**

### ■ నగర అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ఘనతే..

హైదరాబాద్ నగరం పచ్చని చీరను చుట్టుకున్నట్టు, నుదుట చార్మినార్ బొట్టు పెట్టుకున్నట్టు అభివృద్ధి చెందింది. అభివృద్ధిలో భాగంగా నగర సుందరీకరణకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది. నలువైపులా అనేక వనాలతో అందంగా రూపుదిద్దుకుంటున్నది. ఐ లవ్ హైదరాబాద్ అంటూ ఆకట్టుకునే ఆకృతులు.. చిత్ర శిల్పాలతో నగర ముఖచిత్రమే మారిపోయింది.



ఇతర రాష్ట్రాల వారు ఇక్కడి బ్యూటిఫికేషన్‌ను చూసి ఆశ్చర్యంతో మురిసిపోవాల్సిందే. అభివృద్ధికి నమూనా అంటే హైదరాబాద్ పేరు చెప్పకుండా ఉండలేం. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంది. పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు అందజేసి, వారిని ప్రోత్సహించి మహానగరాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్దారు. అత్యాధునిక విధానంలో డంపింగ్‌యార్డుల చుట్టూ సుందరీకరణ పనులు చేపట్టారు. నెక్లెస్ రోడ్డు, ఇందిరా పార్కు, సంజీవయ్య పార్కు, జూ పార్కు లాంటి అనేక ఉద్యానవనాలు తెలంగాణ వచ్చినంకనే అభివృద్ధికి నోచుకున్నాయ్. వివిధ జంక్షన్లలో ఆకట్టుకునేలా చిత్రాల నిర్మాణాలు చేపట్టారు. ముమ్మాటికీ ఇది కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వ ఘనతే.


-బి కమలాకర్‌రావు, ప్రైవేట్ ఉద్యోగి

### ● హైదరాబాద్ జాన్.. అమెజాన్



ఈ కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ తమ అతిపెద్ద క్యాంపస్ కార్యాలయాన్ని హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో ఏర్పాటు చేసింది. ప్రభుత్వం 11 రోజుల్లోనే అనుమతులు ఇచ్చింది. 9.5 ఎకరాల విస్తీర్ణం.. 30 లక్షల చదరపు అడుగుల స్థలం.. 15 అంతస్తుల్లో భవనాన్ని నిర్మించారు. ఇది అమెరికా వెలుపల అమెజాన్ సొంతంగా నెలకొల్పిన క్యాంపస్ కావడం విశేషం. ఈ సంస్థలో 15,000 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉన్నది.

**సోషల్ యాంగిల్**



ఓట్లచ్చినయ్ గద
కథలల్లేటోల్లస్తరిగ..
రోడ్లేషినం గద
రోడ్‌షోలు జేస్తరు..
హరితవనం వెంచినం గద
ఆ నీడన కల్లిబిల్లి భాసలల్ల
కహనీలు జెప్తరు..
కన్ఫ్యూజ్ జేయాలని నాటకాలు ఏస్తరు..
కన్ఫామ్‌గా కనిపించకుండవోతరు..
'తస్మాత్ జాగ్రత్త'.

కన్నడ కరంటు కథజెప్పిన కర్ణాటక రైతు
దుడ్డు వట్టుకొని తెలంగాణ రైతు
కాంగిరేసోళ్లకు కన్నడ నష్టం
తెలంగాణల ఆటలు కష్టం
కాలికి బుద్ధిజెప్పి కాంగిరేసు పరుగు.

- సురేందర్ బండారు

**■ ఏరియల్ వ్యూ: జూబ్లీహిల్స్**

# గల్లీ.. గల్లీకి సీసీ రోడ్డు


## రూ.178 కోట్లతో రోడ్ల మరమ్మతు, విస్తరణ

### తొమ్మిదిన్నరేండ్లలో మారిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ముఖచిత్రం

*తెలంగాణ ఏర్పడిన తర్వాత జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధిని సాధించింది. ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.11 కోట్ల వ్యయంతో చేపట్టిన భారీ రిజర్వాయర్ పూర్తయితే 24 గంటల పాటు తాగునీటికి ఇబ్బంది ఉండదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రహ్మత్‌నగర్‌లో దళిత్ స్టడీ సెంటర్‌ను నిర్మించారు. రూ.178 కోట్లతో కాలనీలు, బస్తీల్లో కొత్త రోడ్లు వేశారు.*



రహ్మత్‌నగర్‌లో నిర్మించిన దళిత్ స్టడీ సెంటర్



రెండు తెలుగు రాష్ట్రాల్లోనే జూబ్లీహిల్స్ అంటే సంపన్నుల నివాసం ఉండే ప్రాంతం అనుకుంటారు. కానీ, ఈ నియోజకవర్గంలో 90 శాతం పేదలుంటారు. 2009లో నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని షేక్‌పేట, రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లతో పాటు సోమాజిగూడ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలను కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ మూడోసారి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడంతో మూడోసారీ తన విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**పదేండ్ల క్రితం సమస్యలకు నెలవు**

పేదలు, మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ఈ నియోజకవర్గంలో పదేండ్ల క్రితం అనేక సమస్యలు రాజ్యమేలేవి. ముఖ్యంగా ఇరుకైన రోడ్లు, మంచినీటి కొరత, డ్రైనేజీ సమస్య, అభివృద్ధికి నోచుకోని పార్కులు, కనీస సౌకర్యాలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఉండేవి. సమైక్య పాలనలో నిధుల లేమితో చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరించే అవకాశం లేకపోవడంతో ప్రజల కష్టాలను పాలకులు గాలికి వదిలేశారు.

### ● తెలంగాణ ఏర్పాటు తర్వాత మారిన ముఖచిత్రం..

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేయగా, మరికొన్ని పనులు తుది దశలో ఉన్నాయి. అనేక బస్తీల్లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం కొత్త లైన్లు వేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.11 కోట్లతో చేపట్టిన భారీ రిజర్వాయర్ పనులు చివరి దశలో ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.30 కోట్లతో రహ్మత్‌నగర్‌లో దళిత్ స్టడీ సెంటర్‌ను నిర్మించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది.



ఎస్పీఆర్ హిల్స్‌లో నిర్మిస్తున్న భారీ రిజర్వాయర్

### ● రూ.178 కోట్లతో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు

నియోజకవర్గ పరిధిలోని ఏడు డివిజన్లలో ప్రధాన రహదారులతో పాటు కాలనీలు, బస్తీల్లో కొత్త రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మతుల కోసం సుమారు రూ.178 కోట్లు ఖర్చు చేశారు. మంచినీటి సరఫరా, మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.152 కోట్ల నిధులను ఖర్చు చేశారు. రహ్మత్‌నగర్ డివిజన్.. ఎస్పీఆర్ హిల్స్‌లో సుమారు 4 ఎకరాల క్వారీ స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించి రూ.4 కోట్లతో క్రీడా మైదానంగా తీర్చిదిద్దారు.

... బండారు మల్లికార్జున్‌రెడ్డి